**Volume 12, Issue 9(4), September 2023**

# INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH

Editor in Chief
**Dr.K.Victor Babu**

Special Issue of Conference
**Volume 12, Issue 9(4), September 2023**

**Published by**
Sucharitha Publications
48-12-3/7, Flat No: 302, Alekya Residency
Srinagar, Visakhapatnam – 530 016
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in

# CSTS GOVT KALASALA

ఛత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

జంగారెడ్డిగూడెం

స్వర్ణోత్సవ సంబరాలు (15-9-2023 నుండి 15-9-2024)

## ఒకరోజు అంతర్జాతీయ అంతర్జాల/ప్రత్యక్ష సదస్సు

తేది: **29-09-2023.**

అంశం:

## "ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న కోణాలు"




నిర్వహణ

తెలుగు శాఖ

CSTS ప్రభుత్వ కళాశాల

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.129
www.ijmer.in

# ఇన్ క్రెడిబుల్ గాడెస్ నవల – దళిత జీవితం

డాక్టర్. ఢిల్లీశ్వరరావు పసపల, తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పురుషులు), శ్రీకాకుళం.
ఫోన్ : 9441944208.
ఇ-మెయిల్ : eswar.dilli820@gmail.com

**ఉపోద్ఘాతం :**

ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రాంతీయ అస్తిత్వం, బహుజన – దళిత జీవిత చిత్రణ చేసిన అతి కొద్ది మంది రచయితల్లో డాక్టర్ కేశవరెడ్డి ఒకరు. వృత్తిరీత్యా స్కిన్ స్పెషలిస్ట్ గా కుష్టురోగులకు సేవలందించిన వీరు సమాజంలో గల అనేక రుగ్మతలను ఎత్తిచూపుతూ వాస్తవిక సమాజ చిత్రణను చేశారు. సమాజంలోని వివిధ వర్గాలవారి జీవన విధానాన్ని, స్థితిగతుల్ని, సామాజిక, ఆర్థిక, రాజకీయ సంబంధమైన విషయాల చిత్రణతో కూడిన సమాజ స్వరూపాన్ని వ్యక్తీకరించడం లేదులో సఫలీకృతులైన రచయిత డాక్టర్ కేశవరెడ్డి. పీడితజన పక్షపాతం, దళిత సమస్యల పట్ల లోతైన అవగాహన కేశవరెడ్డి రచనల్లో దర్శనమిస్తాయి. నిరంతరం ప్రజా వ్యవహారాల్లో ఉండడం కారణంగా ప్రతినిత్యం అనేక రకాల వ్యక్తులను, వ్యక్తిత్వాలను చూసినవారు కావడం మూలంగా తమ రచనల్లో ఆయా విషయాలు స్పష్టంగా దర్శింపవస్తాయి. వీరి రచనల్లో సంఘటనలు వాస్తవ జీవితంలో చూస్తున్నవే అయినా వాటిని వ్యక్తీకరించిన తీరు పాటకునికి ఆశ్చర్యాన్ని కలిగించేవిగా ఉంటాయి. వాస్తవిక విషయాల వ్యక్తీకరణలో కేశవరెడ్డి చూపించిన తెగువ, నిర్భీతి అందుకు కారణం.

**వ్యాసరచన ముఖ్యోద్దేశం :**

ఇన్ క్రెడిబుల్ గాడెస్ నవలలో దళితుల ఆత్మ న్యూనత, ఆత్మగౌరవలేమి, ఆర్థిక వెనుకబాటు, అనైక్యత, అవిద్య, వెట్టి చాకిరి, బూర్జువా వ్యవస్థ కబంధ హస్తాలలో నలిగిపోవడం వంటి అనేక కోణాలను సమూలగంగా విశ్లేషించారు. దళితుల అభివృద్ధి నిరోధక శక్తుల్లో ఒకటి దళితులకు దళితులే శత్రువులుగా ఉండడం. కేశవరెడ్డి నవలలలోఅనేక సందర్భాల్లో ఈ విషయం ప్రస్తావించబడింది. "ఈ నవలలో రచయిత దాపరికం లేకుండా మొగమాటానికి పోకుండా హరిజనుల జీవన సమస్యకు అత్యంత కీలకప్రాయమైన మూల కారణమైన లోపం ఎక్కడుందో చెప్పేసాడు. "మనిషికి ఇతరుల వల్ల జరిగే అపకారం కన్నా తన వల్ల తనకి జరిగే అపకారం ఆత్మహత్య సదృశమైందని నిరూపించాడు" (ఇన్ క్రెడిబుల్ గాడెస్ నవల పరిచయం – పేజి –3) అంటూ మధురాంతకం రాజారాం పేర్కొన్న మాటలు అక్షర సత్యాలు. దళితుల సమస్యలైన అనైక్యత, ఆర్థిక సమస్య, ఆత్మగౌరవం సమస్య, ఆత్మన్యూనత, వెట్టి చాకిరి, అగ్రవర్ణాల అహంకారం, హక్కులు – చట్టాలపై అవగాహన లోపం, అనాదిగా వస్తున్న భూస్వామ్య వ్యవస్థ కబంధహస్తం వంటివి దళితుడిని పీడించే అంశాల ప్రస్తావించడంతో పాటు వాటిపై అవగాహన కలిగి ఉండి వాటి సాధనలో అవసరమైతే వర్గ పోరాటానికైనా వెనకాడ వద్దని రచయిత పేర్కొన్న విషయాల విశ్లేషణ వ్యాస రచన ముఖ్యోద్దేశం.

**వివరణ :**

రామచంద్రుడు అనే రంపాల వర్గానికి చెందిన దళితుడు గంగపట్నం అనే గ్రామ భూకమాందైన పెదరెడ్డికి అనుకూలంగా కోర్టులో సాక్ష్యం చెప్పడానికి నిరాకరిస్తాడు. దాని మూలంగా పెదరెడ్డి రామచంద్రుడిపై కక్షకట్టి రామచంద్రుడు నివాసముంటున్న ఇంటిని కూల్చివేయడంతో పాటు రామచంద్రుడు కులానికి చెందిన దళితులతో కొట్టించి బహిష్కరణకు గురిచేస్తాడు. కట్టుబట్టలతో భార్యను, బిడ్డను తీసుకొని తనకున్న ఏకైక ఆస్తైన ఇరవై పందులను తోలుకొని ఉన్న ఊరిని విడిచి వందల మైళ్ళు దూరం వెళ్లిన రామచంద్రుడు వంటిల్లు అగ్రహారం అనే గ్రామం చేరుకుంటాడు. వంటిల్లు అగ్రహారానికి సమీపాన ఉన్న సత్రంలో ఉంటాడు. ఆ ఊరి మునసబు కారణంగా ఒక్క రోజు గడవకముందే తనకు జీవనాధారమైన ఇరవై పందులుతోపాటు కన్నబిడ్డను కోల్పోయిన రామచంద్రుడు జీవితంలో అత్యంత కష్ట కాలాన్ని అనుభవించాడు. అక్కడనుండి బయలుదేరి మరో గ్రామానికి ముందు ఉన్న దేవాలయానికి ఆనుకొని ఉన్న జోబిడిలో ఒక రాత్రి గడుపుతాడు. కారణంగా ఆ ఊరి హరిజనుల చేతనే తిరస్కరణకు గురై జోబిడిని ఖాళీచేసి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రామచంద్రుడిని జోబిడీ నుండి ఖాళీ చేసి వెళ్లకుండా నిలువరించినందుకు అర్జునరెడ్డి అనే కాపుయువకుడ్ని హరిజనులు జోబిడితోపాటుగా తగల పెడతారు. మంటల్లో చిక్కుకున్న అర్జునరెడ్డి కేకలను విని రామచంద్రుడు ఆయనని రక్షించే ప్రయత్నం చేసి జోబిడీ నుండి బయటకు తీస్తాడు. అప్పటికే పూర్తిగా కాలిపోయిన అర్జునరెడ్డి తన కాలిన గాయాల మంటను తగ్గించడం కోసం గుడిలోపల ధ్వజస్తంభానికి సమీపంలో ఉన్న ఆముదాన్ని తీసుకురమ్మనగా హరిజనుడు ఆలయ ప్రవేశం చేయకూడదన్న కారణం గుర్తుకు వచ్చి ఆముదం తేవడానికి నిరాకరిస్తాడు. అప్పుడు అర్జునరెడ్డి రామచంద్రుని ముఖంపై కాండ్రించి ఉమ్మడంతో నవల ముగుస్తుంది. ఈ నవల ప్రారంభమే ఒక చక్కని ఎత్తుగడతో ప్రారంభమవుతుంది. పాత్ర సంభాషణలు, ఎత్తుగడ, శిల్పనైపుణ్యం ఒక్కొక్కటి పాఠకుడికి నవలలను చదివించడంలో ప్రధాన భూమిక పోషిస్తాయి.

**నామౌచిత్యం:**

కేశవరెడ్డి రాసిన నవలల శీర్షికలను పరిశీలిస్తే ఎంతో వైవిధ్యం అగుపిస్తుంది. అందులో భాగంగానే ఇన్ క్రెడిబుల్ గాడెస్అనే శీర్షికతో క్షుద్ర దేవత అను నవల పేరు కూడా ఎంతో వైవిధ్యాన్ని, ఔచిత్యాన్ని కలిగి ఉంది. నవలలో క్షుద్ర దేవత అనే మాటను ఎక్కడా ప్రస్తావించకపోయినప్పటికీ అంతర్లీనంగా అనునిత్యం దళితుల్ని వెంటాడే అ